అధికారులకు సూచనలిస్తున్న సీపీ శ్రీనివాస్

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యం

- ప్రమాదాల నివారణకు చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 19: ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యంగా పోలీసులు పని చేస్తున్నారని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రధాన కూడళ్లను సీపీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. జిల్లాలో ప్రధానంగా జాతీయ రహదారి వెంట ప్రయాణించే ప్రజల సంఖ్య, వాహనాల సంఖ్య అధికంగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందు సంబంధిత శాఖలైన రెవెన్యూ, ఆర్ అండ్ బీ, మున్సిపల్, పంచాయితీ రాజ్ అధికారుల సహకారంతో రాజీవ్ రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన ఐటాండ్స్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెద్దపల్లిలోని నర్సాపూర్ నుంచి మంచిర్యాల వరకు జాతీయ రాజీవ్ రహదారి ఉన్నదని, ప్రధానంగా పెద్దపల్లి-మథని ఫ్లైవర్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ,ప్రమాదాల ను అరికటాలంటే ఐ లాండ్స్, సీసీ కెమారలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, చెడిపోయిన వాటిని సరిచేయాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ తో వేగాన్ని అరికట్టవచ్చునని, ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరగు స్థలాలను గుర్తించి రేడియం స్టికర్లు, సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఇక్కడ డీసీపీ అడ్మిన్ రాజు, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

సీపీని కలిసిన ఆర్జీ-1 జీఎం

గోదావరిఖని, ఆగస్టు 19: రామగుండం సీపీ శ్రీనివాస్‌ను సింగరేణి ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ కార్యాలయంలో సీపీని కలిసిన జీఎం పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఉన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి, ఆగస్టు19: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జల్ద అరుణ శ్రీతో కలిసి ఆయన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల సంస్కృతి దళిత మహిళ లను కొట్టడమేనా ?

కోల్‌సిటీ, ఆగస్టు 19: రామగుండంలో సీపీఐ, ఏఐటీయూసీల పంథా మారుతుందనీ, దళిత మహిళలపై దాడులు చేస్తూ కమ్యూనిస్టుల సిద్ధాంతాలకు మచ్చగా మారుతున్నారని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, బూడిద మహేందర్, కోరె శంకర్ అన్నారు. ఓ దళిత మహిళా కార్మికురాలిపై దాడి జరిగితే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ఇటీవల గోదావరిఖనిలో ఏఐటీయూసీ నాయకుల దాడిలో గాయపడి న్యాయం కోసం పోరాడుతున్న దళిత మహిళా కార్మికురాలు స్వప్నను ఆమె ఇంటికి పరామర్శించారు. దాడి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ఎన్నికల్లో మక్కాన్ సింగ్ గెలుపు కోసం మద్దతు తెలిపిన సింగరేణి మహిళా కార్మికురాలు ఏఐటీయూసీ నాయకుల చేతిలో దెబ్బలు తిని అవమానం జరిగితే ఎమ్మెల్యే మౌనంగా ఉండడం సబబు కాదన్నారు. గత ఎన్నికల్లో ఏఐటీయూసీ, సీపీఐ పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడమే ఈ మౌనానికి కారణమా అని ప్రశ్నించారు. ఈ ఘటన విషయమై మాన వ హక్కుల కమిషన్, మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకవెళ్లి ఆ మహిళా కార్మికురాలికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఇంటింటా రాఖీ వేడుకలు

ఫర్టిలైజర్ సిటీ : సీపీ శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మ కుమారీలు

పెద్దపల్లి : అదనపు కలెక్టర్‌కు రాఖీ కడుతున్న అరుణ శ్రీ

పెద్దపల్లి/మంథని/కోల్‌సిటీ/పెద్దపల్లి కమాన్/ మంథని రూరల్/సుల్తానాబాద్ రూరల్/పెద్దపల్లి రూరల్/ ధర్మారం/ రామగిరి/ జ్యోతినగర్ (రామగుండం)/ఫర్టిలైజర్‌సిటీ, జూలపల్లి, ఆగస్టు 19: నీకు నేను రక్ష... నాకు నీవు రక్ష అంటూ సోదరసోదరీమణుల బంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగ ఇంటింటా ఆనందంను తెచ్చిపెట్టింది. తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని సోదరులు, తండ్రుల చేతికి రాఖీలు కట్టారు. నోరు తీపి చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, మహిళా ఉద్యోగులు, రామ గుండంలోని తబితా ఆశ్రమం చిన్నారులు జిల్లా అద నపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్‌కు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి, ఆర్టీవో రంగారావు, డీఎఫ్‌వో శివయ్య, డీఈవో మాధవి, డీఆర్

సోదరుడికి రాఖీ కడుతున్న చిన్నారులు

డీవో రవీందర్,పెద్దపల్లి సీడీపీవో కవిత, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు. రామగుండం కమిషనరేట్ లో ప్రజాహిత బ్రహ్మ కుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వేడుక జరిపారు. రామగుండం సీపీ ఎం శ్రీనివాస్‌కు బ్రహ్మకుమారి పద్మ రాఖీ కట్టారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, కన్న మధు, మల్లేశం,శ్రీని వాస్, బ్రహ్మకుమారీలు కీర్తి,సరోజన,హరీశ్ ఉన్నారు. గోదావరిఖని లోని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్లల ఆశ్రమంలో నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య కుమార్తె చిన్నారులకు రాఖీలు కట్టి సోదర ప్రేమను చాటారు. మార్కండేయ కాలనీలో శివాలయ ఉత్సవ కమిటీ నూతన యజ్ఞోపవీతం, హోమం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు నూలు పౌర్ణమి ప్రత్యేకతను వివరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంచికట్ల భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పద్మశాలీ సేవా సంఘం నాయకులు, పెద్ద సంఖ్య లో కులస్తులు పాల్గొన్నారు. సుల్తానాబాద్‌లో యువ సంకల్ప ఫౌం డేషన్ కుటంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ సురభి గోశాల నుంచి ఆవు పేడతో తయారు చేసిన ప్రత్యేక రాఖీలను తెప్పించి సోదరులకు కట్టారు. ధర్మారంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో హయగ్రీవ ఆరాధన, అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

సుల్తానాబాద్ రూరల్ : ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ధర్మారం: కేక్ కట్ చేస్తున్న ఫొటో గ్రాఫర్లు

కమాన్‌పూర్, ఆగస్టు 19 : మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలను ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేడీసీసీబీ మేనేజర్ సుమలత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్‌కుమార్, ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండి అనిల్, నాయకులు వడ్లకొండ తిరుపతి, పోల్దా సరి రమేశ్, జంగిలి పోచాలు, ఉప్పు శ్రీనివాస్, సందవేన నాగరాజు, ముత్యం సతీశ్ గౌడ్, కొత్తపల్లి సతీశ్, బోగె సాయికృష్ణ, సూర్ణపల్లి అనిల్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 19: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని పూసాల రోడ్డులో ప్రపంచ ఫొటోగ్రఫీ వేడుకలు నిర్వహించారు. ఫోటో గ్రాఫర్లకు జ్ఞాపికలు అందజేసి, సత్కరించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, మాటేటి శ్రీనవాస్, దీకొండ భూమేశ్ కుమార్, పిట్టల వెంకటేశం, నవీన్, ఫొటో గ్రాఫర్లు పూసాల రామకృష్ణ, కోడూరి సతీశ్ కుమార్, బిట్ల రమేశ్, ఎల్లే రాజు, ఉన్నారు.

ధర్మారం,ఆగస్టు19: ధర్మారంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు ఏదుల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఇక్కడ రాపోలు ముకుం ద రావు, బద్దపురి భూపతి, నేరెళ్ల చిరంజీవి, ఈగం శ్రీధర్,గొల్లశెట్టి కంటేశ్వర్, బాస తిరుపతి రావు, కనగర్తి శ్యామ్,మారుపాక అజయ్, బెక్కం సంతోష్, గద్దె తిరుపతి, పూర్ణ,శ్రీనివాస్, సురేశ్,మస్కం రమేశ్, గంధం తిరుపతి,నరేందర్, రాజ్ కుమార్,ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

కోల్‌సిటీ, ఆగస్టు 19: గోదావరిఖనిలోని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవన్‌లో కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వీ ప్రకాష్ కేక్ కట్ చేశారు. లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేశ్, బండారి ప్రసాద్, గౌరవ సలహాదారులు ఎలగందుల శ్రీనివాస్, బైరం సతీశ్, రామగిరి శ్రీనివాస్, తొగటి శ్రీధర్, కోడి రామకృష్ణ, కుమారస్వామి, ఆరెల్లి శ్రీధర్, శ్యాంప్రసాద్, రఘు, రాకేష్, నవీన్ చారి, పెంట రాజు, ప్రసాద్ పాల్గొన్నారు. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ భవన్‌లో సీనియర్ ఫొటోగ్రాఫర్ దబ్బెట శంకర్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పీ మల్లికార్జున్, క్లబ్ కార్యదర్శి ఎల్లప్ప, రాజేందర్,తిలక్ చక్రవర్తి, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, గుండా రాజు పాల్గొన్నారు.

ముత్తారం, ఆగస్టు 19: మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్, ఉపాధ్యక్షుడు ఇనుముల కుమార్, కోశాధికారి సముద్రాల రాజేందర్, ప్రధాన కార్యదర్శి తీరి శ్రీనివాస్, సభ్యులు అనుము వీరస్వామి, గూట్ల తిరుపతి, వెంగల రాజు, అనుము ప్రశాంత్, గోస్కుల కుమార స్వామి, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 19: ఫొటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, అంతర్గాం ఏరియాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ బాధ్యులు రామగుండంలోని తబితా ఆశ్రమంలో వేడుకలు జరిపారు. ఆశ్రమంలోని చిన్నారులతో కేక్ కట్‌చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ష నపల్లి రాజు, ప్రధానకార్యదర్శి గుమ్ముల నవీన్, కోశాధికారి మెండె శివశంకర్, ఉపాధ్యక్షులు బుర్ర వినయ్, సాగర్, వాదావత్ వేణు, కావలి నరేశ్, అబ్దుల్ మేరాజ్, శంకరయ్య, రామస్వామి, కుమార్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

ఫొటో గ్రాఫర్లకు సన్మానం

పెద్దపల్లి, ఆగస్టు19: లయ న్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక ఆధ్వర్యంలో ఫొటో గ్రాఫర్లు దాసరి తిరుపతి, పెద్దపల్లి లక్ష్మణ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షుడు కొమ్ము కరణాకర్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సభ్యుడు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ

భూమి పూజ చేస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

జూలపల్లి, ఆగస్టు 19 : జూలపల్లిలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు వసతి కల్పించడానికి దాతలు ముందుకు వచ్చారు. ఆలయ ఆవరణలో పక్కా భవనం కోసం నల్ల మనోహర్‌రెడ్డి రూ. 10 లక్షలు, జూలపల్లి ఆర్యవైశ్య సంఘం తరపున రేకుల షెడ్ల కోసం రూ. 6 లక్షలు వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం ఆలయం ఆవరణలో పూజలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు దాతలను సన్మానించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జూలపల్లి, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్లు కొంజర్ల వెంకటయ్య, పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, పొట్టాల మల్లేశం, దండె వెంకటేశం, కొప్పుల మహేశ్ పాల్గొన్నారు.

గాంధేయవాదికి 'ఖని'లో ఘన స్వాగతం

కోల్‌సిటీ, ఆగస్టు 19: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు ఆదిలాబాద్ జిల్లా తిర్యాని మండలం నుంచి మహా పాదయాత్ర చేపట్టాడు గాంధేయవాది, పెందోర్ ధర్మ. ఆదివాసీ పల్లెల్లో కనీస వసతులు, విద్య, వైద్యం, రోడ్లు, డ్రైనేజీలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇదే తరహాలో మౌలిక వసతులు కల్పించాలనే నినాదంతో చేపట్టిన మహా పాదయాత్ర సోమవారం గోదావరిఖనికి చేరుకుంది. స్థానిక ప్రధాన చౌరస్తాలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఇక్కడ న్యూ ఇండియా పార్టీ నాయకులు వేముల అశోక్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ స్వాగతం పలికి సన్మానించారు. రాష్ట్రంలోని పట్టణాలు, పల్లెల్లో మౌలిక వసతులు కల్పించాలని ధర్మ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుత పల్లెల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్తానని ధర్మ తెలిపారు. కార్యక్రమంలో రాజుసేన, జేవీ రాజు, నీరటి శంకర్, జోడు సదానందం ఉన్నారు.

కుల గణన చేపట్టాలి

గోదావరిఖని, ఆగస్టు 19: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీల కులగణన చేపట్టి 42శాతం రిజర్వేషన్ తర్వాతే పంచాయతీ ఎన్నికలు చేపట్టాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్, అధికారి ప్రతినిధి తోడేటి శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు మాట్లాడారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలనారు. బీసీల ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల20న జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న సదస్సుకు బీసీలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. బీసీ సంఘాల నాయకులు పాలడుగుల కనకరాజు, సంతోష్, కిరణ్, స్వప్న, సంతోష్, ఉప్పు సాయి, శ్రీనివాస్, ఉన్నారు.

నేటి బీసీ సదస్సును విజయవంతం చేయాలి

మంథని, ఆగస్టు 19: పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించనున్న బీసీ సదస్సుకు పెద్ద సంఖ్యలో బీసీలు తరలిరావాలని నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, బత్తుల సత్యనారాయణ, కాయితి సమ్మయ్య, ఆడిచర్ల సమ్మయ్య కోరారు. కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బీసీలు తరలి రావాలి..

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 19: పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్‌లో ఈ నెల 20న నిర్వహించనున్న బీసీల సదస్సుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీసీలు హాజరై సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంఘం జాతీయ నాయకుడు జెన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ కోరారు. ఈమేరకు సోమవారం మండలంలోని గుర్రాంపల్లి, మారేడుగొండ, దావన్నపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన పలువురు బీసీసంఘం నాయకులను, సభ్యులను కుల బాధ్యులను కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసి సదస్సును విజయవంతం చేసేందుకు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ముత్తారం, ఆగస్టు 19: మండల కేంద్రంలో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేయగా, దాడి చేసి పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో మండల కేంద్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో గంట భీమయ్య అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నామని వివరించారు. భీమయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీలలో ఎన్‌ఫోర్స్‌మెంట అధికారులు, ముత్తారం పోలీసులు పాల్గొన్నారు.

గుండారంలో వైద్య శిబిరం

కమాన్‌పూర్, ఆగస్టు 19 :జ్వరాలు విజృంభిస్తున్న దృష్ట్యా కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుండారంలో ఏఎన్ఎం ఇందిర సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. 14 మంది జ్వరపీడితులను గుర్తించారు. శిబిరం లో ఆశ కార్యకర్తలు లావణ్య, సునీత, హేమలత, హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వరి దేవి, మధుసూదన్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

కమాన్‌పూర్, ఆగస్టు 19 : కమాన్‌పూర్ పంచాయతీ పరిధి పిల్లిపల్లెలో నిరుపేద కుటుంబానికి చెందిన కుందారపు పోచాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంటకస్వామి సంతాపాన్ని ప్రకటించారు. 25 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, జంగపల్లి లక్ష్మణ్, పిట్టల తిరుపతి, కురుమిళ్ల ప్రశాంత్, రెవెల్లి శివ, పిడుగు బీమలింగు, అరుణ్, సంతోష్, అంజి, రాజు, అరవింద్, ప్రశాంత్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కలింనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME

★I, PEDDIREDDY SUNITHA, R/1-100/1, Kummaripalli, Raikal Mandal, Jagityal Dist., TS. Henceforth shall be known as ADLA LAVANYA, W/o. Adla Suresh.
NT-326237

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అధికారులకు ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ ఆగస్టు 19 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 మేనేజర్‌గా విధులు నిర్వహించి జీడీకే 1 ఇంక్లైన్ ఆర్జీ-1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న డీ రమేష్, డీజేఎంగా స్టోర్స్‌లో విధులు నిర్వహించి పీఈ పదోన్నతిపై ఐకే.ఓసీ శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వేళ్లుతున్న కేవీ రామకృష్ణలను ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, అధికారులతో కలిసి సన్మానించారు. సోమవారం కాన్ఫన్స్ హాలులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశాకకె, మాట్లాడారు. బదిలీలు అనేది ఉద్యోగి జీవితంలో సాధారణమన్నారు. ఆర్జీ-2 ఏరియాలో వీరు ఎంతో సమర్థవంతగా పని చేశారని కొనియాడారు. బదిలీపై వెళ్లినచోట కూడా అలాగే పని చేయాలని సూచించారు. ఎస్‌వోటూ జీఎం వెంకటేశ్వర్ రావు, పీవో మధుసూధన్, పీఈ నర్సింహరావు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, అధికారులు రాజేంద్రప్రసాద్, ఎర్రన్న, వెంకటరామచం ద్ర, భరత్ కుమార్, ఎస్టీఎం హుస్సేన్, సురేష్‌బాబు, షరీఫ్ మహమ్మద్, సుభాష్, సునీత, రాజన్న పాల్గొన్నారు.

పాముకాటుకు లారీడ్రైవర్ మృతి

పాలకుర్తి, ఆగస్టు19: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన లారీడ్రైవర్ శాతరాజులు సతీశ్(39) ఆదివారం రాత్రి పాముకాటుకు గురై మరణించినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ. స్వామి తెలిపారు. ఆదివారం రాత్రి ఇంటికి దగ్గరికిరాణ షాపు నుంచి వస్తుండగా, చీకట్లో పాముకాటు వేసింది. వెంతనే కుటుంబసభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతుండగా పరిస్థితి విషమించి మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. సతీశ్ బబ్బూర్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

ఓదెల, ఆగస్టు 19: ఇందుర్తి గ్రామంలోని పవన్ నాథా చార్యులు ఇంట్లో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి వస్తు, సామగ్రి దగ్ధమైనట్లు తెలిపారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలోంచి పొగలు రావడాన్ని పరిసర ప్రజలు గమనించారు. వెంటనే తెరుకొని పరిసర వాసులు ఇంట్లోకి వచ్చే కరంట్‌ను నిలి పివేశారు. నీళ్లు చల్లి ప్రమాద తీవ్రతను తగ్గించారు. ఈ కారణంగా ఇంటిలోని విద్యుత్ పరికరాలు దగ్ధమై రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబం తెలిపారు.

30 రోజులుగా వెలగని హైమాస్ట్ లైట్లు

- స్విచ్ వెయ్యకుండా తాళం వేసి కాంట్రాక్టర్
- చీకటిలో మగ్గుతున్న ఓడేడ్ బస్టాండ్

నిరూపయోగంగా హైమాస్ట్ లైట్లు

ముత్తారం, ఆగస్టు 19: మండల